www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
14 సెప్టెంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.



సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారిణి గీతారెడ్డి

ఫరూఖ్ నగర్ మండలంలోని పలు గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారిని గీతారెడ్డి బుధవారం పర్యటించి రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించారు.

2



## పర్యావరణ అనుకూల గణేశ పోటీ

చిట్టి బుర్రలోని సృజనాత్మకతను వెలికితీస్తూ, చిన్నారి చేతులు మట్టి గణపయ్యలను రూపొందించాయి. పర్యావరణ పరిరక్షణలో మేము సైతం అంటూ రుద్రారం ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) విద్యార్థులు బుధవారం మట్టి గణపయ్యలను రూపొందించారు.

2



## బండ్లగూడలో గడప గడపకు కాంగ్రెస్

పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండలగూడలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో 'గడప గడపకు కాంగ్రెస్' కార్యక్రమాన్ని నిర్వహించారు.

2

# ఉద్యోగాలు ఇవ్వడం అంటే గొర్లు, బర్లు ఇవ్వడమేనా?

## 'డబుల్' ఇండ్లు మహేశ్వరంలోని పేదలకే ఇవ్వాలి

### నిరుద్యోగులను దగా చేస్తున్న కేసీఆర్‌పై కిషన్‌రెడ్డి ఉద్యమం

### 'ఇంటింటికి బీజేపీ' కార్యక్రమంలో అందెల శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం, విశాల భారతి:**

ఉద్యోగాలు ఇవ్వడం అంటే గొర్లు, బర్లు ఇవ్వడమేనా? ఓ వైపు నిరుద్యోగంతో యువత రోడ్డున పడుతుంటే 'తాగుడు ఊగుడు తెలంగాణ' గా మార్చే విధంగా సీఎం కేసీఆర్ పాలన చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. 'ఇంటింటికి బీజేపీ పాదయాత్ర' లో భాగంగా అందెల శ్రీరాములు ఆర్కేపురం డివిజన్‌లోని పలు కాలనీలలో స్థానిక కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... ఉద్యోగాలు ఇవ్వలేకపోయిన సీఎం కేసీఆర్ నిరుద్యోగ భృతి అంటూ మోసం చేశాడని విమర్శించారు. గ్యాస్ పై రూ. 50 పెరిగితే కట్టలు మోపుతో వచ్చి రాద్ధాంతం చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి అదే గ్యాస్ పై రూ. 200 తగ్గితే ఎందుకు స్పందించడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు మహేశ్వరం నియోజకవర్గంలో చేతగాని పాలన కొనసాగుతుందని రాబోయేది బీజేపీయే అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో ఎంతో అభివృద్ధి చేసుకుందామని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించుకుందామని నిరుద్యోగ భృతి అందించుకుందామని తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి ఈ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదని పాదయాత్రలో అర్థమవుతుందన్నారు. పాదయాత్రలో బీజేపీపై ప్రజలకు ఉన్న ఆదరణ పెద్ద ఎత్తున ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధీరజ్‌రెడ్డి, పిట్ట ఉపేందర్ రెడ్డి, ప్రదీప్ డివిజన్ అధ్యక్షుడు ముంతా రాములు, సిద్దూ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షపాతి గద్దర్..

తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ..
నిజాం కళాశాలలో "ప్రజా సాహిత్యం - గద్దర్ పాత్ర "పై జరిగిన సదస్సు

3





## గర్భిణులకు చిరుధాన్యాలు ఎంతో మేలు

### కౌన్సిలర్ జోర్క గీత శ్రీరాములు

**పెద్ద అంబర్ పేట, విశాల భారతి:** ఆరోగ్యవంతమైన సమాజం, మాతా శిశు సంరక్షణపై సెప్టెంబర్ 1నుంచి 30 వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవంలో భాగంగా బుధవారం అబ్దుల్లాపూర్‌మండలం కుంట్లూర్‌గ్రామంలో 'పోషణ్‌అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. కుంట్లూర్-3 అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 20 వ వార్డు కౌన్సిలర్ జోర్క గీత శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణులు, చిన్నారులకు చిరుధాన్యాల ఉపయోగాలు వివరించారు. హాజరైన మరో అతిథి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వనజ మాట్లాడుతూ.. గర్భిణులకు మిల్లెట్లు ఎన్నో లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి గర్భిణులు, బాలింతలు, పిల్లలు, తల్లలు, కిశోరబాలికలు , అంగన్‌వాడీ టీచర్‌జి. శ్రీలత, సహాయకురాలు జె. స్వరూప, ఆశా వర్కర్‌శైలజ, ఆర్పీడబ్ల్యూవో భాను, స్వప్న, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలని బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలని 74 బీసీ కుల సంఘాలు, 14 బీసీ సంఘాలు, 26 బిసి ఉద్యమ సంఘాలు ఆర్ కృష్ణయ్య బర్త్ డే సందర్భంగా వారందరూ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆర్ కృష్ణయ్య పుట్టినరోజును పురస్కరించుకొని విద్యానగర్ బిసి భవన్ లో టీటీడీ అడ్వైజర్ కమిటీ మెంబర్ రమేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎం లాల్ కృష్ణ ఆధ్వర్యంలో భారీ కేక్ ను ఏర్పాటు చేసి ఆర్ కృష్ణయ్య తో కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు తీసుకున్నారు.

vishalabharathi
Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారిణి గీతారెడ్డి

**షాద్ నగర్, విశాలభారతి:** ఫరూఖ్ నగర్ మండలంలోని పలు గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారిని గీతారెడ్డి బుధవారం పర్యటించి రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించారు. పొలాలను పరిశీలించి చీడ పీడలను నిర్మూలించడానికి తగిన సూచనలు చేశారు. మొక్కజొన్న చేనును పరిశీలించి కత్తెర పురుగు నివారణకు ఇమాంఎక్టిన్ బెంజోఎట్ 1గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని పంటల నమోదు గురించి మండల వ్యవసాయ విస్తరణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు తేజ్ కుమార్, నిఖిల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.





# పర్యావరణ అనుకూల గణేశ పోటీ

**మట్టి గణపతులను తయారుచేసి పర్యావరణ పరిరక్షణను చాటిచెప్పిన పాఠశాల విద్యార్థులు**

**పటాన్‌చెరు,విశాలభారతి:** చిట్టి బుర్రలోని సృజనాత్మకతను వెలికితీస్తూ, చిన్నారి చేతులు మట్టి గణపయ్యలను రూపొందించాయి. పర్యావరణ పరిరక్షణలో మేము సైతం అంటూ రుద్రారం ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎఎస్) విద్యార్థులు బుధవారం మట్టి గణపయ్యలను రూపొందించారు. హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేష పర్యవేక్షణలో రసాయన శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ టీబీ పాత్రుడు, పర్యావరణ పాఠ్యాంశ బోధకులు డాక్టర్ ఆర్.ఉమాదేవి నేతృత్వంలో పలువురు బీఎస్సీ, ఈడబ్ల్యూబీ విద్యార్థులు పాఠశాల బాలబాలికలకు మట్టి గణపయ్యల రూపకల్పన పోటీలను పెట్టారు. దానికి అవసరమైన సానుగ్రినంతా సనుకూర్చి బాలల చిట్టి మెదళ్ళకు పదునుపెట్టి, వారిలో నిబిడీకృతంగా ఉన్న సృజనాత్మకతను వెలికితీశారు. బాలల్లో పర్యావరణ అవగాహన, సుస్థిరతను పెంపొందించడం ఈ పోటీ లక్ష్యం. ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణ అనుకూలత అనే ఇతివృత్తంతో విద్యార్థులు స్థిరమైన వస్తువులతో వినాయక విగ్రహాలను రూపొందించి తను సృజనాత్మకతన, నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించడం, దాని ప్రాముఖ్యత గురించి విద్యార్థులు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం దోహదపడింది. చిన్నారులు రూపొందించిన విగ్రహాలను నిశితంగా పరిశీలించిన తరువాత విజేతలను ప్రకటించారు. విశిష్ట సృజనకు గాను వీరేందర్, దుర్గాప్రసాద్ కు ప్రథమ బహుమతి లభించింది. ద్వితీయ బహుమతిని మధుప్రియ, వైష్ణవి, నాగశ్రీ, దివ్యల బృందం గెలుచుకోగా, శ్రీమణి, వి.వైష్ణవి జట్టు తృతీయ బహుమతిని దక్కించుకుంది. భార్గవ్, రాజ్ కుమార్లు అసాధారణ ప్రతిభను చూసి ప్రత్యేక బహుమతులతో గుర్తింపు పొందారు. ఈ పోటీలలో పాల్గొన్న మిగిలిని విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు ఇచ్చి ఉత్సాహపరిచారు.



# నోటిఫికేషన్లకే పరిమితమైన ఉద్యోగాలు

**కిషన్ రెడ్డి నిరుద్యోగ ధర్నా' లో శ్రీరాములు**

**విశాల భారతి, హైదరాబాద్:**
నిరుద్యోగ యువతను దగా చేస్తున్న బీఆర్ఎస్ సర్కార్ కు వ్యతిరేకంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి తలపెట్టిన 24 గంటల నిరాహార దీక్షలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ, బీజేవైఎం, మహిళా మోర్చా లీడర్లతో కలిసి ఇందిరాపార్కులో జరిగిన దీక్షలో 'నేను సైతం' అంటూ కూర్చున్నారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఊసే లేదని, బీఆర్ఎస్ సర్కార్ పై మండిపడ్డారు. కొలువులు కేవలం నోటిఫికేషన్లకే పరిమితం చేశారని సీఎం కేసీఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులు కోచింగ్స్ తీసుకుని ఉద్యోగ, ఉపాధ్యాయ, ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారని శ్రీరాములు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ నేతలు, అన్ని మోర్చాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






# బండలగూడలో గడప గడపకు కాంగ్రెస్

- **హాజరైన ఏఐసీసీ పరిశీలకులు రెజీనా**
- **పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండలగూడలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో 'గడప గడపకు కాంగ్రెస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఏఐసీసీ లోక్ సభ పరీక్షలకు రెజీనా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండలగూడలోని నేతాజీ నగర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి



వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ ద్వారా 5 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యము, రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫి, 500 రూపాయలకు గ్యాస్, రేషన్ ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ, సొంత ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, రైతు కూలీలకు, భూమి లేని రైతులకు సైతం రైతు భీమా పథకం తదితర పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ, మాజీ ఎంపీటీసీ నాగమణి, మాజీ వార్డ్ సభ్యులు భాగ్యలక్ష్మి, వెంకటమ్మ, నాయకులు రెహమాన్, ఖదీర్, సంతోష్, బాలరాజు, నగేష్, వినోద్ రెడ్డి, సాయి రెడ్డి, ప్రధా గౌడ్, కిషోర్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయంగా ఫిర్యాదు చేయండి

**రాచకొండ షీ టీమ్ డీసీపీ ఉష విశ్వనాథ్**

**ఎల్బీనగర్, విశాల భారతి:** మహిళలను వేధించే పోకిరీలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ షీ టీమ్ డీసీపీ ఉష విశ్వనాథ్ వెల్లడించారు. ఎల్బీ నగర్ లోని సీపీ క్యాంప్ ఆఫీస్ లో బుధవారం ఆకతాయిలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది బస్టాండ్లు, రైల్వే స్టేషన్లో, మెట్రో స్టేషన్లో, స్కూలు. కాలేజీలు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టిలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని తెలిపారు. మహిళలను వెంబడిస్తూ వేధించే పోకిరీల చేష్టలను సాక్షాధారాలతో పట్టుకొని న్యాయస్థానంలో హాజరుపరుస్తూ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఆదేశానుసారం రాచకొండ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో వేధింపులకు గురి చేస్తున్న 45 మందిని అరెస్టు చేశారని పేర్కొన్నారు. ఆగస్టు ఒకటి నుండి 15 వరకు రాచకొండ పరిధిలో 57 వరకు ఫిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులపై విచారణ జరిపి దర్యాప్తు పూర్తి చేశామని తెలిపారు. 8 మంది పై క్రిమినల్ కేసులు పెట్టినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు, షీ టీమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల పక్షపాతి గద్దర్..



- తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ..
- నిజాం కళాశాలలో "ప్రజా సాహిత్యం - గద్దర్ పాత్ర "పై జరిగిన సదస్సు

**బషీర్ బాగ్,విశాల భారతి:** సుదీర్ఘమైన 50 ఏళ్ల పాటు ప్రజా జీవితంలో ప్రజల పక్షపాతిగా గద్దర్ నిలిచారని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ పేర్కొన్నారు.నిజాం కళాశాలలో బుధవారం "తెలంగాణ ప్రజా సాహిత్యం గద్దర్ పాత్ర "అనే అంశంపై సాహిత్య సదస్సును తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. సదస్సుకు నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి . భీమా అధ్యక్షతన సదస్సుకు ప్రధాన వక్తగా అల్లం నారాయణ హాజరై మాట్లాడారు. ఆట, మాట, పాట అనేది గద్దర్ తోటే ఆరంభమైందన్నారు. తెలంగాణ కల్లోల ప్రాంతం గద్దర్ పాటల్లో ఉందన్నారు. గద్దర్ లాంటి వ్యక్తి భారతదేశంలో ఇప్పటివరకు పుట్టలేదని చెప్పారు.అణగారిన వర్గాల సంస్కృతిని పాట ద్వారా తీసుకువచ్చారని గద్దర్ వేదిక కరెంటు ప్రవాహం లా ఉండేదన్నారు.50 సంవత్సరాల ప్రజా జీవితం గద్దర్ కార్యాచరణ సమాజంపై ఎంతో ప్రభావం చూపించిందన్నారు. పేద ప్రజల తరఫున రాగాలు పలికించిన గద్దర్ ను ఎంతోమంది అనుసరించి.. అనుకరించారని కొనియాడారు. నిజాం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.భీమా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో గద్దర్ పాత్ర మరిచిపోలేమన్నారు. గద్దర్లో ఒక గొప్ప పరిశోధకుడు, శాస్త్రవేత్త దాగి ఉన్నాడని వివరించారు. క్లాస్ రూమ్ తో పాటు సమాజాన్ని అధ్యయనం చేసి నేర్చుకోవాలని భీమా విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రముఖ సినీ దర్శకులు బి. నర్సింగ్ రావు మాట్లాడుతూ 1970 దశకంలో వచ్చిన "ఆర్ట్స్ లవర్ " అనే సంస్థ నుంచి గుమ్మడి విట్టల్ రావు గద్దర్ గా మారారని చెప్పారు. జననాట్య మండలి ద్వారా గద్దర్ సాంస్కృతిక విప్లవాన్ని తీసుకువచ్చారన్నారు. బుర్రకథ కళాకారుని నుంచి మొదలుకొని "రక్తంతో నడుపుతాను నా రిక్షాను నా రక్తమే నా రిక్షాకు పెట్రోలు" పాట రాసిన గద్దర్ తెలుగు సాహిత్యంలోనే కాదు ప్రపంచ సాహిత్యంలోనే గద్దర్ ఒక అరుదైన వ్యక్తి అని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ ప్రజల గొంతుకగా గద్దర్ నిలిచారని పేర్కొన్నారు. అణగారిన ప్రజల ఆశా జ్యోతి గా గద్దర్ ఉన్నారని వ్యక్తిగత నిజాయితీ తో పాటు రాజకీయ నిజాయితీ రెండు కల కలిసిన వ్యక్తి గద్దర్ అని వివరించారు. గద్దర్ కూతురు వెన్నెల మాట్లాడుతూ నాన్న పాట నన్నే కాదు... ప్రజల గుండెలను కదిలిస్తుందన్నారు. ప్రజల శ్రమ, అణచివేత,అవమానాల నుంచి గద్దర్ పాట పుట్టిందన్నారు. ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గద్దర్ జీవితమంతా ప్రజలకి అంకితం చేశారని కొనియాడారు. గద్దర్ పాటల్లో ఉన్న సాహిత్యాన్ని విద్యార్థులు అర్థం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మాట్లాడుతూ పాటకు అలంకారమైన భాషను అలినవాడు గద్దర్ అని పేర్కొన్నారు.గద్దర్ లోకము పై సోయి ..స్పృహ తోనే తన జీవితమంతా గడిపాడన్నారు. విమలక్క మాట్లాడుతూ గద్దర్ ది విస్తృతమైన ప్రజా సాహిత్యమని పేర్కొన్నారు.పుట్టుక మాత్రమే గద్దరుదని తన జీవితమంతా ప్రజలదని ఆమె వివరించారు. సదస్సు కన్వీనర్లు డాక్టర్ వేల్పుల కుమార్,నలిగంటి శరత్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా సాహిత్యం పై గద్దర్ పాత్ర గురించి విద్యార్థులకు వివరించి వారిని ప్రజా సాహిత్యం కోసం రచనలు చేసే విధంగా ప్రోత్సహించేందుకు గాను ఈ సదస్సు నిర్వహించామని వివరించారు .ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రేణుక పాల్గొనగా, ఈ సదస్సులో కవి గాయకులు దరువు ఎల్లన్న ఏపూరి సోమన్న మిట్టపల్లి సురేందర్, రేలారే గంగ, స్వర్ణ, సురేష్ మహాజన్, పాటమ్మ రాంబాబు పాటలు పాడుతూ విద్యార్థులను ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ పగడాల నాగేందర్, డాక్టర్ కసపనరేందర్, డాక్టర్ రాంబాబు, డాక్టర్ రాజారాం నాయక్ లు పాల్గొన్నారు.



# జేఎల్ ఇంగ్లీష్ పేపర్ ప్రశ్నా పత్రానికి వ్యాలిడిటీ లేదు

**ఓయూ,విశాల భారతి:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జేఎల్ పరీక్షల్లో మొదటి పేపర్ ఇంగ్లీషు సిలబస్లో లేని ప్రశ్నలే 70శాతం రావడం బాధాకరమని నిరుద్యోగ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ అధ్యక్షుడు డాక్టర్ ఏల్చల దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రశ్నా పత్రానికి వ్యాలిడిటీ లేదన్నారు. తక్షణమే టిఎస్పిఎస్సి అధికారులు ప్రశ్నపత్రాన్ని సమీక్షించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రశ్నపత్రాన్ని సమీక్షించి సిలబస్ లో లేని ప్రశ్నలు తొలగించాలని కోరారు. సీనియర్ ప్రొఫెసర్ తో కమిటీ వేసి ప్రశ్నాపత్రం వ్యాలిడిటీని తేల్చాలని విజ్ఞప్తి చేశారు. కట్ ఆఫ్ మార్కులను తగ్గించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఎల్ అభ్యర్థులు ప్రణీత్, అంజి యాదవ్, రాజేష్, నరేందర్, షబ్బీర్, నరేష్, చిరంజీవి, నాగరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ కృష్ణయ్య పోరాటాల వల్లనే బీసీలకు పథకాలు

హైదరాబాద్,విశాల భారతి: 48 సంవత్సరాలుగా నిస్వార్థంగా విద్యార్థులు బీసీల హక్కుల కోసం నిరంతరం ఆర్ కృష్ణయ్య పోరాటం చేస్తున్నారని బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ కొన్ని ఆడారు. ఆయన పోరాటాల ఫలితంగానే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. బడుగు బలైన వర్గాలు నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోడానికి ఫీజు రీయింబర్స్మెంట్ ఉపకార వేతనాలు వందలాది గురుకుల పాఠశాలలు ఆయన పోరాట ఫలితంగానే ఏర్పాటయని గుర్తు చేశారు. బుధవారం విద్యానగర్లోని బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలకు బర్క కృష్ణ హాజరై ఆర్ కృష్ణయ్యకు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బర్క కృష్ణ మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం ఆర్ కృష్ణయ్య అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఆయన పోరాటంలో మేము సైతం అంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, సందీప్, రాజు, వెంకట్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగల ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**బాలనగర్ డిసిపి శ్రీనివాసరావు, కార్పొరేటర్ హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు**





శేరిలింగంపల్లి,విశాలభారతి: పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బాలనగర్ డిసిపి శ్రీనివాస్ రావు,హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. వినాయక చవితిని పురస్కరిచుకుని నిమజ్జనం సజావుగా జరిగేలా అందుకు సంబంధించిన ఏర్పాట్లను వివిధ విభాగాల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు సాంప్రదాయపదంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వినాయక నిమజ్జనానికి ఎలాంటి జరగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలను కోరారు అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేస్తూ నిమజ్జన ఏర్పాట్లను అక్కడ బందీగా చేపట్టాలన్నారు. ఒక్కొక్క పాయింట్ వద్ద రెండు పెద్ద క్రేన్లను ఒక చిన్న క్రేడులు ఏర్పాటు చేయాలని పాండ్లో తగినంత నీరు ఉండేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు నిమజ్జనం స్థలాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజాయితగాళ్లను నియమించాలన్నారు. అలాగే నిమజ్జన ప్రదేశాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఫస్ట్ ఎయిడ్ బాక్స్ బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి సత్యనారాయణ,ఏసీపీ శివ భాస్కర్,సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎస్ఐలు సందీప్, వినయ్ ,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్,ఎలక్ట్రికల్, జలమండలి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# `సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం`



**తుర్కయంజాల్, విశాలభారతి:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని... ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుర్కయంజాల్ పురపాలిక కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ సూచించారు. ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటినే తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటింటా చెత్త సేకరణ క్రమం తప్పకుండా చేయాలని, డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చాలని సిబ్బందిని కోరారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి తుర్కయంజాల్లోని నైలా కాలువ దగ్గర మురికినీటిలో వాటర్బాల్స్ వేసి, బ్లీచింగ్ చేశారు. అనంతరం కుంట సాయిరెడ్డి నగర్, తిరుమల కాలనీ, శ్రీ శ్రీ విహార్లోని లోతట్టు ప్రాంతాలలో స్థానిక కౌన్సిలర్ కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డితో కలిసి ఆయిల్ బాల్స్ వేశారు. సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా, టైఫాయిడ్, చికున్ గున్యా వంటి వైరల్ జ్వరాలు ప్రబలే అవకాశమున్నందున, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో, ఖాళీకుండీల్లో, పాతటైర్లలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని, దోమ లార్వాలను నివారించే రసాయనాలను, బ్లీచింగ్ పౌడర్ను వాడాలని సిబ్బందికి ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, జవాన్లు మధు, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్, బిజెపిలది రహస్యబంధం

- తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు బహుమానంగా కాంగ్రెస్ ను అధికారంలోకి తెద్దాం.
- మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్లమెంట్ పరిశీలకులు కుమార మంగళం.
- షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రంలో ఓటర్ జాబితాపై కీలక సూచనలు.

**షాద్ నగర్,విశాలభారతి:** భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల మధ్య రహస్యబంధం ఉందని, అది ఎన్నో సందర్భాల్లో తేటతెల్లం అయ్యిందని ఈ రెండు పార్టీలను ప్రజలు నమ్ముకుంటే అధోగతి పాలేనని మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత కుమారస్వామి మంగళం స్పష్టం చేశారు. బుధవారం షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో టిపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అంతకన్నా ముందు ఆయన నియోజకవర్గ ఓటర్ల జాబితా పై నాయకులతో కీలక అంశాలు చర్చించారు. ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున బోగస్ ఓట్ల జాబితాలు ఉన్నాయని ఈ ఓట్లను కాంగ్రెస్ పార్టీ సున్నిక్షితంగా పరిశీలించాలని సూచించారు. ఓటర్ జాబితాలో అవకతవకలపై కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక సమాచారం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వీటిని పరిశీలించి కీలక విషయాలు సూచనలు జారీ చేసినట్టు చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని బహుమానంగా ఇచ్చిన సోనియా గాంధీ తిరిగి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు పక్క ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. ఐదు ముఖ్యమైన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ సమావేశాల తర్వాత భారీ బహిరంగ సభలో వెల్లడిస్తారని చెప్పారు. హైదరాబాద్ లో త్వరలో జరగనున్న సిడబ్ల్యుసి సమావేశాలు భారీ బహిరంగ సభ కార్యక్రమాలతో ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలను ప్రకటిస్తామని అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో సర్వేల ఆధారంగా వీర్లపల్లి శంకర్ గెలుపుకు మంచి సంకేతాలు ఉన్నాయని ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**తెలంగాణలో బానిస బతుకులయ్యాయి:వీర్లపల్లి శంకర్.**

తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రజలవి బానిసబతుకులు అయ్యాయని వీర్లపల్లి శంకర్ అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్ బోగస్ లిస్టులు తయారు చేస్తున్నారని ఎన్నో అవకతవలు చోటుచేసుకుంటున్నట్టు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. చనిపోయిన వారి పేర్లు జాబితా నుండి ఇంకా తొలగించలేదని అన్నారు. ఇప్పటికే 3 వేల ఓట్లకు పైగా బోగస్ ఓట్లు గుర్తించినట్టు చెప్పారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం దుర్మార్గమైన పాలన చేస్తుందని, దౌర్జన్యం, అవినీతి, అక్రమాలు పెచ్చుమిరిపోయాయని అన్నారు. సిడబ్ల్యూసి సమావేశాలకు హైదరాబాద్ వేదిక అవుతుందని ఐదు గ్యారెంటీ సంక్షేమ పథకాలు ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి సోనియాగాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున ఖార్గేలాంటి హేమాహేమీలు రాబోతున్నారని హైదరాబాద్ సమావేశాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఒక కొత్త కళ వస్తుందని అన్నారు. అనంతరం విజయభేరి సభ పోస్టర్లను లాంఛనంగా విడుదల చేశారు. నియోజకవర్గం నుంచి 15 వేల మంది కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున విజయభేరి సభకు తరలి వెళ్తారని వీర్లపల్లి శంకర్ ప్రకటించారు.



# సెప్టెంబర్ 17 తుక్కుగూడ విజయభేరి సభను విజయవంతం చేయాలి

**పీసీసీ ప్రధాన కార్యదర్శి, జెరిపెటి జైపాల్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఈనెల 17న తుక్కుగూడలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ విజయభేరి భారీ బహిరంగ సభను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రధాన కార్యదర్శి జెరిపేటి జైపాల్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన నివాసంలో ముఖ్య నాయకులు,కార్యకర్తలు,కలిసి సమావేశంలో పలు అంశాలను చర్చించారు. సోనియా గాంధీ హాజరై సభకు వేలాదిగా కార్యకర్తలు నాయకులను తరలించాలని సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ మేరకు జన సమీకరణ కోసం పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం శేరిలింగంపల్లి కి చెందిన మైనారిటీ నాయకులు ఖాజా అజీముద్దీన్ కు రంగారెడ్డి జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు.అజీముద్దీన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను తప్పకుండా న్యాయం చేస్తానని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

**ఏఐసిసి పరిశీలకులు రెజీనా, కాట సుధా సంఘీభావం**

**పటాన్ చెరువిశాలభారతి:** అంగన్వాడీలో చేపడుతున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అమీన్ పూర్ తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపడుతున్న అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని ఏఐసీసీ లోక్ సభ అబ్జర్వర్ రెజీనా, మహిళా కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు టాటా సుధా శ్రీనివాస్ గౌడ్ బుధవారం సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం, పర్మినెంట్ చేయడం, ప్రమాద భీమ కల్పించడం వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, ట్రెజరర్ సుధాకర్ యాదవ్, జనరల్ సెక్రెటరీ రమేష్ యాదవ్, మహేష్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ నాయకులు గోపాల్ రెడ్డి, లక్ష్మీకాంత్, భిక్షపతి, సతీష్, విజయ్, క్రిష్ణ, హనుమంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కె ఎస్ జి యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







# అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గూడ వీరేష్.**

**షాద్ నగర్, విశాలభారతి:** గ్రామాలలో ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు అందజేసేవిధంగా తోడ్పడుతున్న అంగన్వాడీ కార్యకర్తలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కేశంపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా తమ న్యాయమైన కోరికలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడి కార్యకర్తలను కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి తో కలిసి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ గ్రామాలలో అంగన్వాడీ కార్యకర్తలతో ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని వారి సేవలు గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కుటుంబాలను వదిలి తక్కువ వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను పట్టించుకోకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.కరోనా సమయంలో గ్రామాలలో సేవలందించిన అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వాలు ఆరోగ్య భీమా కార్డులు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి ప్రజల కోసం గ్రామాల లో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించడంతోపాటు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. న్యాయమైన కోరికల కోసం ధర్నా చేస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వం పట్టించుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున ఉద్యమం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పండుగల ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**బాలనగర్ డిసిపి శ్రీనివాసరావు, కార్పొరేటర్ హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు**

**శేరిలింగంపల్లి విశాల భారతి:** పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బాలానగర్ డిసిపి శ్రీనివాస్ రావు,హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. వినాయక చవితిని పురస్కరిచుకుని నిమజ్జనం సజావుగా జరిగేలా అందుకు సంబంధించిన ఏర్పాట్లను వివిధ విభాగాల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు సాంప్రదాయపదంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వినాయక నిమజ్జనానికి ఎలాంటి జరగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలను కోరారు అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేస్తూ నిమజ్జన ఏర్పాట్లను అక్కడ బందీగా చేపట్టాలన్నారు. ఒక్కొక్క పాయింట్ వద్ద రెండు పెద్ద క్రేన్లను ఒక చిన్న క్రీడలు ఏర్పాటు చేయాలని పాండ్లో తగినంత నీరు ఉండేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు నిమజ్జనం స్థలాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజాయితగాళ్లను నియమించాలన్నారు. అలాగే నిమజ్జన ప్రదేశాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఫస్ట్ ఎయిడ్ బాక్స్ బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి సత్యనారాయణ, ఏసీపీ శివ భాస్కర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎస్ఐలు సందీప్, వినయ్ ,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్,ఎలక్ట్రికల్, జల మండలి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# పటాన్ చెరు టికెట్ పై పునరాలోచించాలి

- నీలం మధు ముదిరాజ్ కు అవకాశం ఇవ్వాలి
- బీసీలకు నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ కే నష్టం
- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కు ముదిరాజ్ నాయకుల వినతి

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ టికెట్ పై పునరాలోచించాలని కోరుతూ శాసనమండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ కు ముదిరాజ్ సంఘం నేతలు వినతి పత్రం అందజేశారు.
తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు ఒక సీటు ఇవ్వకుండా చిన్న చూపు చూడడం సరికాదన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజవర్గాల్లో ఆరు లక్షల జనాభా కలిగిన ముదిరాజ్ లకు ఒక సీటు ఇవ్వకుండా కేసీఆర్ మోసం చేశారని అన్నారు. అత్యధిక బీసీ, ముదిరాజ్ జనాభా కలిగిన పటాన్ చెరు నియోజవర్గ ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్ కు కేటాయించి బిసిలకు, ముదిరాజులకు గౌరవించాలని కోరారు. ముదిరాజులకు మోసగిస్తే ముదిరాజులందరూ బిఆర్ఎస్ పార్టీకి దూరం కావడం తప్పదని వారు హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్,జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు నారబోయిన శ్రీనివాస్, నాయకులు నల్లవల్లి సురేష్, పోతారం రాములు,వావిలాల్ రమేష్, మంగంపెట్ గణేష్,ఉట్ల బోగురు బిక్షపతి,నల్లవాల్లి రాగుల నవీన్,తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ "విజయభేరి" సభ చరిత్రలో నిలిచిపోవాలి

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ విరేష్.**

**షాద్ నగర్, విశాలభారతి:** ఈనెల 17వ తేదీన తుక్కుగూడ నందు నిర్వహిస్తున్న విజయభేరి సభను చరిత్రలో నిలిచిపోయేలా అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేద్దామని కేశంపేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ విరేష్ పిలుపునిచ్చారు. బుధవారం నియోజకవర్గంలోని కేశంపేట మండల కేంద్రంలో విజయభేరి సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
తుక్కుగూడ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీతో పాటు తెలంగాణ రాష్ట్ర, ఇతర రాష్ట్రాల ముఖ్యనేతలు హాజరైతున్నారని కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చి చరిత్రలో నిలిచిపోయేలా సభ ను విజయవంతం చేయాలని కోరారు.

**వేములనర్వలో కాంగ్రెస్ గ్రామ సమన్వయ కమిటీ.**

కేశంపేట మండల పరిధిలోని వేములనర్వ కాంగ్రెస్ సమన్వయ కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా వన్నాడ మల్లేష్ గౌడ్, కటికె చిన్నమల్లయ్య, తుక్కుగూడెం ఆనంద్ రెడ్డి, కంభం శివ, నగటి పెంటయ్య, నర్సింలు లను ఎన్నుకున్నారు.
ఆయా కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు పి. జగదీశ్వర్, శ్రీధర్ రెడ్డి, గిరియాదవ్, కరుణాకర్ రెడ్డి,తుమ్మల గోపాల్, కోడూరు రాములు, రావులపెంటయ్య, అనసూయ, భాస్కర్ గౌడ్, మనోహర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను చేపట్టి కేంద్రం చిత్తశుద్ధిని చాటుకోవాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి గ్యార సురేశ్ మాదిగ.**



**షాద్ నగర్, విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి గ్యార సురేశ్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు చిర్ర శ్రీను ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని పోరాటం చేస్తున్న పాలకులు పట్టించుకోవడంలేదని ఆయన పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీ ప్రకారం వచ్చే పార్లమెంటు సమావేశంలో బిల్లును ప్రవేశపెట్టాలని ఆయన కోరారు.అధికారంలోకి వస్తే వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి, పదేళ్లు గడుస్తున్న పార్లమెంటులో సంపూర్ణ మెజార్టీ ఉన్న వర్గీకరణ బిల్లు పెట్టకుండా నాన్చివేత ధోరణిని అవలంబిస్తుందన్నారు.మాదిగల న్యాయమైన ఎస్సీ వర్గీకరణ ఈపార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించి చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆయన బిజెపి నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పెంటనోళ్ల రవికుమార్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి చిర్ర రమేష్ మాదిగ, నాయకులు కిష్టయ్య, చిన్న మల్లయ్య, రామచంద్రయ్య, జగదీష్, వెంకటయ్య, యాదయ్య, జంగయ్య, కేశవులు తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక వసతులు కల్పనే లక్ష్యం

**ప్రభుత్వ విప్ గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ప్రతి కాలనీ లో కనీస మౌలికోస్తులు కల్పించేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ విలేజ్ లో రూ. 98 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే స్మశానవాటిక అభివృద్ధి పనులకు కార్పొరేటర్లు పూజిత,జగదీశ్వర్ గౌడ్ లతో కలిసి బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొని పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్,ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సీఎం కెసిఆర్ మార్గదర్శకంలో మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు.స్మశాన వాటిక నిర్మాణం పనులను త్వరితగతిన చేపట్టాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదన్నారు.స్మశాన వాటికలలో అన్ని రకాల సకల సదుపాయాలతో,అన్ని హంగులతో సుందరవనంగా మరో మహా ప్రస్థానం లాగా తీర్చిదిద్దుతామన్నారు హాఫీజ్ పెట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బలింగ్ గౌతమ్ గౌడ్,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల సంజీవ రెడ్డి,బలింగ్ యాదగిరి గౌడ్,కృష్ణ ముదిరాజ్,వార్డ్ సభ్యులు కనకమామిడి వెంకటేష్ గౌడ్,శేఖర్ ముదిరాజ్,బిసి సెల్ అధ్యక్షులు కనకమామిడి నరేందర్ గౌడ్,మైనారిటీ సెల్ అధ్యక్షలు సయ్యద్ సాదిక్, డివిజన్ నాయకులు దాత్రి గౌడ్, శంకర్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, శేఖర్ గౌడ్, రామకృష్ణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు..

# మెట్రో సిటీలో సంక్షేమ హాస్టల్స్ పెంచాలి

**పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు పెంచాలని విద్యార్థులు ర్యాలీ.**



**హైదరాబాద్,విశాలభారతి:** మెట్రో సిటీలో సంక్షేమ హాస్టల్ సీట్ల సంఖ్య పెంచాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం సిటీలో సీట్ల సంఖ్య పెంచాలని డిమాండ్ చేస్తూ విద్యానగర్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హాస్టల్స్ లేవు.. సీట్లు లేవు.. ఎలా చదివేది.. తినేది.. అంటూ నినాదాలు చేశారు. అనంతరం బీసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి హైదరాబాద్ మెట్రో సిటీకి వస్తున్నారని తెలిపారు. కానీ ఇక్కడ హాస్టల్స్ లో సరైన వసతులు లేక హాస్టల్స్ లో సీట్లు దొరకక తిరిగి సొంత ఊర్లకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెట్రో సిటీ హైదరాబాదులో అరకొర హాస్టల్స్ ఏర్పాటు చేస్తే ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. ఉన్నత చదువు కోసం విద్యార్థులు పట్టణం వైపు చూస్తుంటే ప్రభుత్వ మాత్రం సంక్షేమ హాస్టల్స్ నిర్మించకుండా చోద్యం చూస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మెట్రో సిటీకి అనుగుణంగా సంక్షేమ హాస్టల్స్ భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.
నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టలకు పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. నామమాత్రంగా పెంచితే నాణ్యమైన ఆహారం అందుతుందా అని ప్రశ్నించారు. విద్యార్థులకు సరిపడే ఆహారం అందినప్పుడే విద్యార్థులు విద్య పైన దృష్టి సారిస్తారని తెలిపారు. అలానే గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 5500 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సాయి గౌడ్, అనిల్, శివ, నవీన్, రాఘవేందర్, సునీల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.